
మానకొండూర్‌లో ఎంగిలిపూల బతుకమ్మ ఆడుతున్న మహిళలు


శంకరపట్నం: కన్నాపూర్ కిష్కిందపల్లెలో...

పూల పండుగ ప్రారంభం

సాక్షినెట్‌వర్క్: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ సంబరాలు చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో ఆదివారం ప్రారంభమయ్యాయి. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ప్రధాన కూడళ్లలో ఆడిపాడారు. పలుచోట్ల ఏకరంగు చీరలు ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం స్థానిక నీటి వనరుల్లో బతుకమ్మ నిమజ్జనం చేశారు.


చిగురుమామిడి: సుందరగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో..


సైదాపూర్‌లో..


శంకరపట్నం: బతుకమ్మ వేడుకల్లో ఎంపీడీవో కృష్ణప్రసాద్


జమ్మికుంట: పట్టణంలోని శివాలయం ఆవరణలో..


చొప్పదండి పట్టణంలో...


హుజూరాబాద్ పట్టణంలో..


రామడుగు: రుద్రారంలోని ఓ పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు



శంకరపట్నం: మండలంలోని ముత్తారంలో రామసముద్రం చెరువు బ్రిడ్జి రోడ్డు భారీ వర్షాలకు కోతకు గురైంది. ముత్తారం– తాడికల్ గ్రామాలకు వెళ్లే ఈ దారి కోతకు గురికావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోతకు గురైన రోడ్డుకు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మల్లేశం, ఏఈ, పంచాయతీరాజ్, శంకరపట్నం, సెల్: 83097 44022

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



గంగాధర: మండలంలోని తాడిజర్రి గ్రామం ఎస్సీకాలనీలోని ఇళ్ల మధ్యలో విద్యుత్ స్తంభాల పాటు, వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇనుపస్తంభాల అడుగుభాగం తుప్పు పట్టడంతో ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇళ్ల పైనుంచి వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని ప్రమాదం జరగకముందే స్తంభాలను తొలిగించి దూరంగా వేయాలని అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుప్పు పట్టిన స్తంభాలు ఎప్పుడు ఇళ్ల మీద పడిపోతాయోనని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆలయ అభివృద్ధి కమిటీ



చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామంలో స్వయంభూ శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా కొలిపాక వేణును కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఆదివారం ఆలయం ఎదుట చైర్మన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గత చైర్మన్ అకాల మృతి సభ్యులు నూతన చైర్మన్‌ను ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి కాసాని సతీశ్, కోశాధికారి అరిగెల రమేశ్, సభ్యులు మాజీ సర్పంచ్ మామిడి అంజయ్య, మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య, చాడ అనిల్‌రెడ్డి, తాటికొండ సందీప్‌రెడ్డి, పంకర్ల రాజు, అన్న సదానందం, తంగల్లపల్లి అంజయ్య, బోయిని సంజీవు, గాదపాక రవీందర్, బిల్లా తిరుపతిరెడ్డి, అల్లెపు సంపత్, నెల్లి శంకర్ పలువురు పాల్గొన్నారు. చైర్మన్ వేణు మాట్లాడుతూ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి సభ్యుల సహకారంతో కృషిచేస్తానన్నారు.

నూతన కార్యవర్గం

చిగురుమామిడి: మండలంలోని ముదిమాణిక్యం, రామంచ గ్రామాల్లో బీసీ సంక్షేమ సంఘాల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఆదివారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో కమిటీలను ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ముదిమాణిక్యం బీసీ సంఘం గ్రామ అధ్యక్షుడిగా గుడిసె ఓదెలు, ప్రధానకార్యదర్శిగా బొంగోని రాజశేఖర్, యువత అధ్యక్షుడిగా దొకి నరేశ్, ప్రధానకార్యదర్శిగా పైడిపెల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. రామంచ బీసీ సంఘం అధ్యక్షుడిగా కందకూరి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా పులి కుమార్ ఎన్నికయ్యారని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమాల్లో బీసీ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మండల కమిటీ నాయకులు గుడిసె మల్లికార్జున్, ముంజ వెంకన్న, పచ్చిమట్ల రాజ్‌కుమార్, అజయ్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.


జమ్మికుంట: సంపత్‌రావును సన్మానిస్తున్న క్రీడాకారులు, తదితరులు


ముదిమాణిక్యంలో నూతన కమిటీ సభ్యులు

నియామకం

జమ్మికుంట: మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షుడు కుంభం రాంరెడ్డి ఆదేశాల మేరకు పట్టణానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావును మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర బాధ్యులు ఎన్నికల ఇంచార్జి ఆరె తిరుపతి సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మావునూరి అంజయ్య, ఉపాధ్యక్షుడిగా సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బానోతు పర్శరామ్, జాయింట్ సెక్రటరీగా బుర్ర అజయ్, కోశాధికారిగా ఏముల రవికుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంపత్‌రావు మాట్లాడుతూ.. మోడ్రన్ కబడ్డీ విస్తరణకు తనవంతు కృషి చేస్తానని, రాష్ట్ర అధ్యక్షుడు కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వంద మంది కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బతుకమ్మ వేడుకలకు హాజరుకానున్న ఎమ్మెల్యే

చొప్పదండి/గంగాధర: బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆస్ట్రేలియాకు వెళ్లనున్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్‌లాండ్ ఆధ్వర్యంలో బ్రిస్బేన్ నగరంలో 27న నిర్వహించే బతుకమ్మ వేడుకకు హాజరు కానున్నారు. ఈ మేరకు తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్‌లాండ్ సభ్యులు వారం క్రితం ఎమ్మెల్యేను గంగాధరలో కలిసి బతుకమ్మ వేడుకలకు హాజరు కావాలని కోరారు. 22న ఆస్ట్రేలియాకు బయలుదేరి వేడుకల్లో పాల్గొని 28న తిరిగి స్వదేశం చేరుకోనున్నారు.

శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నాయకులు

గన్నేరువరం: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉప ప్రముఖ్ శ్రీధరాచారి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం ఉప మండలం రాష్ట్రీయ స్వయం సేవక్ ఉత్సవ జాగరణ టోలీ బైటక్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా సేవా ప్రముఖ్ మొగిలి సంపత్‌జీ, జిల్లా కార్యవహ ఆవుల కుమార్‌జీ హాజరయ్యారు. విజయదశమిన డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి చేసుకుందని, శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో విలాసాగరం రామచంద్రం, బండి గంగయ్య, ఏడ్ల భూమిరెడ్డి, బండి తిరుపతి, పేరం రాజ్‌కుమార్, విలాసాగరం రాము, బద్దం అనంతరెడ్డి, రవి, చెక్కిళ్ల చంద్రయ్య, శ్రీనివాస్, మచ్చ మురళీకృష్ణ, నల్లగోని మల్లయ్య, పుల్లెల జగన్మోహన్, మునిగంటి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయమని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సహకార్య వహ కొంపల రాజన్న అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా గంగాధర మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ దేశ వ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పని చేస్తుందన్నారు. హిందువులలో ఐక్యతను పెంపొందించడానికి, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాసాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కార్డెన్ సెర్చ్


సిరిసేడులో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఏసీపీ మాధవి , పోలీసు సిబ్బంది

ఇల్లందకుంట: శాంతిభద్రతల పరిరక్షణకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని హుజూరాబాద్ ఏసీపీ మాధవి అన్నారు. ఆదివారం మండలంలోని సిరిసేడు గ్రామంలో పోలీసుతో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన ఉండాలని, గంజాయి, మత్తుపదార్థాల నివారణ అందరి బాధ్యత అని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లు డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు. దసరా సెలవుల్లో తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలని, గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100 సమాచారం అందించాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 72 వాహనాలను సీజ్‌చేశారు. ఈకార్యక్రమంలో జమ్మికుంట రూరల్‌సీఐ కాంతాల లక్ష్మీనారాయణ, టౌన్‌సీఐ రామకృష్ణగౌడ్, ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


హుజూరాబాద్: నివాళి అర్పిస్తున్న నాయకులు


చిగురుమామిడిలో...

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

హుజూరాబాద్: పట్టణంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. చేనేత సహకార సంఘం కార్యాలయ ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం బాపూజీ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. డిపో క్రాస్ వద్ద పద్మశాలీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించరాఉ. కార్యక్రమంలో సంఘం ఇంచార్జి కోశాధికారి గుండేటి మహదేవ్, మేనేజర్ నక్క వైకుంఠం, క్యాషియర్ మంచికట్ల కోటి, నేత కార్మికులు, పద్మశాలి సంఘం నాయకులు కుడికాల భాస్కర్, చిలుకమరి శ్రీనివాస్, మంచికట్ల వెంకట్రాజం, మంద రమేష్, వీడపు రాజు ఉన్నారు.

చిగురుమామిడి: మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ వంగర మల్లేశం, కోశాధికారి ఎన్నం వెంకటేశం, ఆయా గ్రామశాఖల అధ్యక్షులు బైరి శ్రీనివాస్, అంబటి భిక్షపతి, దాసరి రవీందర్, మోర పద్మనాభం, నాయకులు వేముల ప్రకాశ్, మల్లేశం, బొల్లబత్తిని రాజు, సదానందం, కూరపాటి కిషోర్, దిలీపు, ఆడెపు కనకయ్య పాల్గొన్నారు. గాంధీ చౌరస్తాలో చిగురుమామిడి మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు.

సన్మానం



హుజూరాబాద్: మండలంలోని కనుకులగిద్దె గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మట్టెడ ప్రకాశ్ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆదివారం సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించరారు. ఉపాధ్యాయులు దంపతులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పండిత పరిషత్ రాష్ట్ర కోశాధికారి నాగుల భిక్షపతి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడత సంపత్, మంగళంపల్లి సంపత్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టీపీసీసీ కార్యదర్శి ఇమ్మడి దయాకర్, జయ ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్‌రెడ్డి హాజరయ్యారు.

తాగునీటి పైపులైన్‌కు లీకేజీ

శంకరపట్నం: మండలంలోని తాడికల్ ఐబీ గెస్ట్ హౌజ్ వద్ద ఆదివారం రాత్రి మిషన్ భగీరథ గేటు వాల్వ్ లీకేజీతో నీరు వృథాగాపోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చింతగుట్ట గ్రామానికి నీటని సరాఫరా చేసే గేటువాల్వ్‌కు పదిహేను రోజుల క్రితం మరమ్మతు చేసినా మళ్లీ లీకేజీ ఏడిందని, శాశ్వత మరమ్మతు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


మానకొండూర్‌లో మహిళల కోలాటం

ప్రత్యేక మండపాల్లో కొలువుదీరిన దుర్గాదేవీ

మానకొండూర్/హుజూరాబాద్: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మానకొండూర్/హుజూరాబాద్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో దుర్గాదేవీని నెలకొల్పారు. డప్పు చప్పుళ్లు, మహిళల కోలాటం మధ్య మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి స్వాగతం పలికారు. ఆదివారం అమ్మవారు మండపాల్లో కొలువుదీరగా, భవానీ భక్తులు పూజలు చేశారు.


హుజూరాబాద్‌లో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపు

గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు

సైదాపూర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఫకీర్‌ల సంక్షేమానికి రెండు పథకాలు ప్రవేశపెట్టడం హర్షనీయమని ఫకీర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మసూద్ అన్నారు. గత ప్రభుత్వాలు ఫకీర్‌లను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సైదాపూర్‌లో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన, మోపెడ్ టూ వీలర్ వంటి పథకాలు అమలు చేయనున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ. ఒబెదుల్లా కొత్వాల్, హజ్ కమిటీ చైర్మన్ జనాబ్ అల్ హజ్ ఖుస్రూపాషాకు మసూద్ కృతజ్ఞతలు తెలిపారు.

సిరిసేడులో వైద్యశిబిరం

ఇల్లందకుంట: స్వస్తనారిస్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిరిసేడు గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు రాజేశ్వర్, తులసిదాస్ బీపీ, షుగర్, రక్తహీనత తదితర పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ప్రతి మహిళా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, రక్తహీనత, డెంగీ, మలేరియా టెస్టులు ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు కళ్యాణ్, హిమజ, వైద్యసిబ్బంది శ్యామల, సత్యబాలశౌరి, ఆశాలు ఇతర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



ఇల్లందకుంట: పరీక్షలు చేస్తున్న వైద్యులు

నేడు కోరటపల్లిలో..

రామడుగు: మండలంలోని కోరటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ సన్‌రైజ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నామని నిర్వాహకులు జూపాక మునీందర్ తెలిపారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జమ్మిమొక్క నాటిన నాయకులు


జమ్మిమొక్క నాటుతున్న రాజేశ్వర్‌రావు, తదితరులు

జమ్మికుంట: పట్టణంలోని 12వ వార్డు ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, తదితరులు ఆదివారం జమ్మిమొక్క నాటి ప్రత్యేక పూజలు చేశారు. . కార్యక్రమంలో అర్చకులు హరికృష్ణామాచార్యులు, హరిత సేన రాష్ట్ర కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్, బీఆర్‌ఎస్ నాయకులు దిలీప్, చెప్యాల రాజేశ్వర్‌రావు, మనోజ్, చింటు, మణిదీప్ బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.